RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 11 | సంచిక : 19 | సోమవారం 25 - 08 - 2025 | ఎడిటర్ : బొమ్మరబోయున వెంకన్న ముదిరాజ్ | అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు : 08 | వెల : 2 రూ/-

## సురవరం సుధాకర్‌రెడ్డి జ్ఞాపకార్థం ఏదైనా చేపడతాం

- మఖ్దూం భవన్‌కు సురవరం సుధాకర్‌రెడ్డి పార్థివ దేహం
- నివాళులర్పిస్తున్న పలు పార్టీల నేతలు
- ప్రజల కోసం చేసిన సేవలను ముఖ్యమంత్రులు గుర్తు చేసుకున్నారు
- సురవరం సుధాకర్‌రెడ్డి మృతి దేశం, రాష్ట్రానికి తీరని నష్టం. సురవరం సుధాకర్‌రెడ్డి సేవాభావం ఎప్పటికీ గుర్తుండిపోతుంది ఏపీ సీఎం చంద్రబాబు
- ఆయన సేవలను కొనియాడిన సీఎం రేవంత్
- గాంధీ మెడికల్ కళాశాల వరకు సాగిన అంతిమయాత్ర



హైదరాబాద్: సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి పార్థివ దేహాన్ని గచ్చిబౌలి కేర్ ఆస్పత్రి నుంచి మఖ్దూం భవన్‌కు తరలించారు. నేతలు, అభిమానుల సందర్శనార్థం సాయంత్రం వరకు అక్కడే ఆయన భౌతిక కాయాన్ని ఉంచనున్నారు. సురవరం సుధాకర్‌రెడ్డి పార్థివ దేహానికి తెలుగు రాష్ట్రాల సీఎంలు రేవంత్ రెడ్డి, నారా చంద్రబాబు నాయుడు నివాళులు అర్పించారు. మఖ్దూం భవన్‌కు వెళ్లి పూలమాలతో శ్రద్ధాంజలి ఘటించారు. సురవరం సుధాకర్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రజల కోసం చేసిన సేవలను ముఖ్యమంత్రులు గుర్తు చేసుకున్నారు.

అందరూ స్మరించుకునేలా చేస్తాం : ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. పేదలు, బహుజనుల కోసం పోరాడిన గొప్ప నేత సురవరం సుధాకర్‌రెడ్డి అని కొనియాడారు. రాజీపడని సిద్ధాంతాలతో రాజకీయాల్లో ఎదిగిన నేత అని గుర్తు చేశారు. విద్యార్థి దశ నుంచి జాతీయ స్థాయి నాయకుడిగా సురవరం ఎదిగారని, పాలమూరు జిల్లా బిడ్డ జాతీయ స్థాయి నేతగా ఎదగటం గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు. పాలమూరు జిల్లాకు వన్నె తెచ్చిన గొప్పనేతల్లో సురవరం సుధాకర్‌రెడ్డి ఒకరని కొనియాడారు. అధికారం ఉన్నా, లేకున్నా తన సిద్ధాంతాలను ఎప్పుడూ వీడలేదని కొనియాడారు. సురవరం కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆయన జ్ఞాపకార్థం రాష్ట్ర ప్రభుత్వం ఏదైనా మంచి కార్యక్రమం చేపడుతుందని, దీనిపై మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వం గొప్ప నేతల పేర్లను పలు సంస్థలకు పెట్టిందని, సురవరం సుధాకర్‌రెడ్డి సేవలను అందరూ స్మరించుకునేలా చేస్తామని తెలిపారు. పేదలు, బహుజనుల కోసం పోరాడిన గొప్ప నేత సురవరం. రాజీపడని సిద్ధాంతాలతోరాజకీయాల్లో ఎదిగిన నేత సురవరం. - మిగతా 2 లో

## పార్టీ మారిన ఎమ్మెల్యేలకు

# కేటీఆర్ సవాల్

- పదవులకు రాజీనామా చేసి ఉపఎన్నికల్లో గెలవాలని డిమాండ్
- 20 నెలల పాలనపై రేవంత్ రెడ్డి ప్రజాతీర్పు కోరాలని వ్యాఖ్య
- కాంగ్రెస్ ప్రభుత్వ అప్పులు, హైడ్రా ఆగడాలపై తీవ్ర విమర్శలు
- కేసీఆర్ పాలనలో హైదరాబాద్ అభివృద్ధిని గుర్తు చేసిన కేటీఆర్
- నాయకులు మోసం చేసినా కార్యకర్తలు పార్టీతోనే ఉన్నారని ప్రశంస



హైదరాబాద్: బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వారికి నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే తక్షణమే తమ ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేసి, ఉప ఎన్నికలను ఎదుర్కొని గెలవాలని ఆయన సవాల్ విసిరారు. ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ప్రసంగించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన 20 నెలల పాలనలో ప్రజలకు ఏం చేశారో చెప్పుకొని ఉప ఎన్నికలకు రావాలని, ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుందామని కేటీఆర్ స్పష్టం చేశారు. - మిగతా 2 లో

## ఉక్రెయిన్‌కు అమెరికా భారీగా ఆయుధ సాయం

- ఉక్రెయిన్‌కు 3,350కి పైగా క్షిపణులు పంపనున్న అమెరికా
- అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆమోదించిన ఆయుధ ప్యాకేజీ
- నిధులు సమకూరుస్తున్న యూరోపియన్ దేశాలు
- రష్యాపై ప్రయోగించాలంటే పెంటగాన్ అనుమతి తప్పనిసరి
- మొత్తం 32.2 కోట్ల డాలర్ల విలువైన సైనిక సాయం
- ఆరు వారాల్లో కీవ్‌కు చేరనున్న కొత్త ఆయుధాలు



ఢిల్లీ : రష్యా దాడులతో సతమతమవుతున్న ఉక్రెయిన్‌కు అండగా నిలుస్తూ అమెరికా మరో భారీ సైనిక సాయాన్ని ప్రకటించింది. కీవ్ గగనతల రక్షణ వ్యవస్థను పటిష్ఠం చేసే లక్ష్యంతో 3,350కి పైగా అత్యాధునిక ఎక్స్‌టెండెడ్ రేంజ్ అటాక్ మ్యూనిషన్ క్షిపణులను సరఫరా చేసేందుకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆమోదం తెలిపారు. అయితే, ఈ శక్తిమంతమైన ఆయుధాలను రష్యా భూభాగంపై ప్రయోగించాలంటే ఉక్రెయిన్ తప్పనిసరిగా పెంటగాన్ అనుమతి తీసుకోవాలనే కీలక షరతు విధించారు. ఈ ఆయుధాల కొనుగోలుకు - మిగతా 2 లో

## ఓట్ల 'చోరీ' తరువాత అధికారాన్ని చోరీ చేసే పనిలో బీజేపీ ఉంది



**విపక్ష ప్రభుత్వాలను 30 రోజుల్లో కూల్చడమే బీజేపీ లక్ష్యం**

**అందుకు 130వ రాజ్యాంగ సవరణ బిల్లు**

**కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపణలు**

ఢిల్లీ : ఓట్ల చోరీ తరువాత అధికారాన్ని చోరీ చేసే పనిలో బీజేపీ నిమగ్నమైందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. విపక్షాల ప్రభుత్వాలను 30 రోజుల్లో కూల్చి వేసేందుకే కేంద్రం 130వ రాజ్యాంగ సవరణ బిల్లును తీసుకొచ్చిందని అన్నారు. అరెస్టులను ఆయుధంగా ఉపయోగించి ప్రజాస్వామ్యాన్ని అస్థిరపరిచడమే లక్ష్యంగా బీజేపీ ఈ బిల్లు తీసుకువచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఏదైనా కేసులో ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, మంత్రులు అరెస్టు అయ్యి వరుసగా 30 రోజులపాటు జైలులో ఉంటే, - మిగతా 2 లో

## సద్దాం హుస్సేన్, పుతిన్ లానే మోదీ ఎన్నికల్లో గెలిచారు

- ప్రధాని మోదీపై శివసేన (యూబీటీ) నేత సంజయ్? రౌత్ తీవ్ర విమర్శలు
- ఓట్ల చోరీతో మోదీ ఎన్నికల్లో గెలిచారని ఆరోపణ



ఢిల్లీ : భారత్? లాంటి గొప్ప దేశంలో నరేంద్ర మోదీ ఓట్లను చోరీ చేసి అధికారంలోకి వచ్చారని, ఇది నేడు ప్రపంచం మొత్తానికి తెలిసిపోయిందని శివసేన నేత సంజయ్ రౌత్ ఆరోపించారు. లిబియాలో గడాఫీ, ఉగాండాలో ఇడి అమీన్?, ఇరాక్?లో సద్దాం హుస్సేన్?, సిరియాలో బషర్ అల్ అసద్?, రష్యాలో పుతిన్? ఎన్నికల్లో ఎలా గెలిచారో భారత్?లో మోదీ కూడా అలానే విజయం సాధించారని ఎద్దేవా చేశారు. వాస్తవానికి పాకిస్థాన్?లో 'లష్కర్ షా' ఎన్నికల్లో గెలిచిన విధంగానే, భారత్?లో మోదీ,అమిత్ షా గెలుపొందారని విమర్శించారు మహారాష్ట్ర ఎన్నికల్లోనూ ఓట్ల చోరీ జరిగిందని సంజయ్? రౌత్ ఆరోపించారు. ఆదివారం మీడియాతో మాట్లాడుతూ, "మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఉద్ధవ్? ఠాక్రే, రాజ్‌ఠాక్రే,కాంగ్రెస్, నేషనలిస్ట్ పార్టీలు తమ ఓట్లు ఎక్కడకు పోయాయని ప్రశ్నించాయి. భారత రాజ్యాంగం రాసిన డాక్టర్ అంబేద్కర్ మనవడు ప్రకాశ్? అంబేద్కర్ కూడా దీనిపై కోర్టులకు వెళ్లారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, తేజస్వి యాదవ్ - మిగతా 2 లో

## ఏపీలో రానున్న మూడు రోజులు

# భారీ వర్షాలు

- బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా వచ్చే మూడు రోజులు ఏపీలో భారీ వర్షాలు కురుస్తాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ప్రకటించింది.
- ఉత్తరాంధ్రలో మోస్తరు నుంచి భారీ వర్షాలు, మిగతా జిల్లాల్లో




అమరావతి, ఆగస్టు 24 : బంగాళాఖాతం లో అల్పపీడనం కారణంగా వచ్చే మూడు రోజులు ఏపీ లో భారీ వర్షాలు కురుస్తాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ప్రకటించింది. దీని ప్రభావంతో ఉత్తరాంధ్రలో మోస్తరు నుంచి భారీ వర్షాలు మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఐఎండి సూచనల ప్రకారం రేపు వాయువ్య బంగాళాఖాతంలో ఒడిశా పశ్చిమ బెంగాల్ తీరాలకు ఆనుకుని అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. దీని ప్రభావంతో రానున్న మూడు రోజులు ఉత్తరాంధ్రలో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఉత్తరాంధ్ర తీరం వెంబడి ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళరాదని సూచించారు. భారీవర్షాల నేపథ్యంలో ప్రజలు చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న భవనాలు, హోర్డింగ్స్ వద్ద ఉండరాదని హెచ్చరించారు. అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎట్టిపరిస్థితుల్లోను పొంగిపొర్లే వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయరాదన్నారు. రానున్న మూడు రోజులు వాతావరణం క్రింది విధంగా - మిగతా 2 లో

## ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై

# చంద్రబాబు సీరియస్

- ఎరువుల సరఫరా, ధరలపై సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష
- బ్లాక్ మార్కెట్‌ను అరికట్టి, యూరియా పక్కదారి పట్టకుండా చూడాలని సూచన
- క్షేత్రస్థాయిలో విజిలెన్స్ తనిఖీలు ముమ్మరం చేయాలని స్పష్టం
- ప్రైవేటుకు కోటా తగ్గించి, మార్క్‌ఫెడ్ ద్వారా సరఫరా పెంచాలని నిర్ణయం




అమరావతి : రాష్ట్రంలో ఎరువుల ధరలను కృత్రిమంగా పెంచి రైతులను ఇబ్బందులకు గురిచేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు నష్టపోకూడదని, ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై ఉక్కుపాదం మోపాలని అన్నారు. ఆదివారం నాడు రాష్ట్రంలో ఎరువుల లభ్యత, సరఫరా పరిస్థితిపై ఆయన ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీతో పాటు వ్యవసాయ, విజిలెన్స్ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. జిల్లాల వారీగా ఎరువుల నిల్వలు, సరఫరా వివరాలను అడిగి తెలుసుకున్న సీఎం, - మిగతా 2 లో

# సంపాదకీయం

## ఓయూ పునర్వైభవం కోసం కలిసి నడుద్దాం



దేశంలో తక్షశిల, నలంద విశ్వవిద్యాలయాలు మొదలు ఎన్నో విశ్వవిద్యాలయాలు సమాజాభివృద్ధిలో కీలక భూమిక పోషించాయి. 108 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయ ఔన్నత్యం గురించి ప్రత్యేకంగా చెప్పుకోనవసరం లేదు. ఆయా రంగాల్లో అత్యంత క్రియాశీలక మేధావులను, నాయకత్వాన్ని అందించి ప్రపంచ చరిత్రలోనే ఉస్మానియా విశ్వవిద్యాలయం తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత ఎన్నో విశ్వవిద్యాలయాలు ఏర్పాటయ్యాయి. ఫలితంగా సామాన్యులు సైతం విద్య, పరిశోధనల్లో భాగస్వాములయ్యే అవకాశాలు దక్కాయి. ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రైవేటీకరణ, ఐటీ విప్లవంతో కూడిన ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్న ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను కాపాడుకునే బాధ్యత మనందరిది. తెలుగు రాష్ట్రాల్లో అత్యంత పేరు ప్రఖ్యాతి కలిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయం... ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు నాయకత్వం వహించాల్సి ఉంటుంది. విశ్వవిద్యాలయం నాయకత్వం వహించటమంటే.... ఈ నేల, ఈ గాలి, ఈ జ్ఞాన నిధికి వారసులైన ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావటం. ఓయూ నుంచే ఎదిగిన ఓ ప్రపంచస్థాయి తత్వవేత్త పద ప్రయోగం చేసినట్లు... ఓయూ క్యాచ్‌మెంట్ ఏరియా పరిధిలోకి వచ్చే, అంటే ఓయూతో ప్రత్యక్ష, పరోక్ష సంబంధం ఉన్న ప్రతి ఒక్కరిపైనా ప్రభుత్వ రంగ విద్యను కాపాడుకునే బాధ్యత ఉంది. పేదలు, దిగువ మధ్యతరగతి కుటుంబాల నుంచి వచ్చే చురుకైన, మేధోసంపత్తి కలిగిన విద్యార్థులకు ఆదెరువుగా ఉన్న ఉస్మానియా లాంటి విశ్వవిద్యాలయాల పురోగతి అనివార్యం. ఆధునిక ప్రపంచ గమనంలో ఏర్పాటైన ప్రైవేటు విశ్వవిద్యాలయాల పోటీని ఎదుర్కొని నిలవాలంటే.... సమకాలీన స్థితిగతులకు అనుగుణంగా ఆలోచన, కార్యాచరణ మనదగ్గరుండాలి. ప్రభుత్వాలు సహా భాగస్వాములందరినీ కలుపుకుని ప్రైవేటుకు దీటుగా మన విశ్వవిద్యాలయాలను అభివృద్ధి చేసుకోవాలి. ప్రపంచీకరణ తర్వాత ప్రభుత్వరంగ విద్యకు అనేక పరిమితులు ఏర్పడ్డాయి. మారుమూల పల్లెల్లోనూ ప్రైవేటు విద్య అందుబాటులోకి వచ్చింది. ఉన్నత విద్య పేదలకు అందకుండా పోయే ప్రమాదం సమీప భవిష్యత్తులోనే ఉంది. ప్రతి ఒక్కరికీ భవిష్యత్తులోనూ ప్రభుత్వ విద్య అందుబాటులో ఉండాలంటే.... ప్రస్తుత ఆధునిక సమాజంలో ప్రభుత్వరంగ విశ్వవిద్యాలయాలను కాపాడుకునేందుకు ఓ వ్యూహం, ఎత్తుగడ అవసరం.విశ్వవిద్యాలయాలు మేధో చర్చకు నిలయాలుగా ఉండటం చరిత్ర నేర్పిన పాఠం. యూజీసీ నిబంధనావళి ప్రకారం విశ్వవిద్యాలయాల పరిశోధనల ఫలితాల ద్వారా ప్రభుత్వ పథకాలను రూపొందించుకోవాలని ఎన్నోసార్లు ఉద్ఘాటించారు. కనుక మన చర్చలన్నీ నిర్మాణాత్మకంగానే ఉండాలి. కానీ, కొన్ని సందర్భాలలో కొందరు వ్యక్తులు, కొన్ని సంస్థలు ముందూ వెనకా ఆలోచించకుండా.... ఆవేశకావేశాలకు లోనుకావటం ద్వారా ప్రస్తుత పరిస్థితుల్లో విశ్వవిద్యాలయాల దిశను మార్చలేము. ఈ సందర్భంలో తన సాహిత్యానికి నాలుగుసార్లు పులిట్జర్ బహుమతి పొందిన అమెరికన్ రచయిత రాబర్ట్ ఫ్రాస్ట్ చెప్పిన... "విద్య అంటే మీ కోపాన్ని లేదా ఆత్మవిశ్వాసాన్ని కోల్పోవటం కాదు, ఏదైనా వినయంతో వినగల సామర్థ్యాన్ని కలిగి ఉండటం" అనే మాటలు గుర్తొస్తున్నాయి. రాజకీయ కారణాలు, వ్యక్తిగత అవసరాలతో చేసే నినాదాల పట్ల విద్యార్థులు, పరిశోధకులు అప్రమత్తంగా ఉండాలి. వాస్తవిక విషయాలను అర్థం చేసుకుని మసలుకోవాల్సిన అవసరాన్ని గుర్తెరగాలి. గుడ్డిగా ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహిస్తున్న నాయకత్వాన్ని అడ్డుకోవడం, వ్యతిరేకంగా నినదించటం వల్ల జరిగే నష్టాన్ని అర్థం చేసుకోవాలి. ప్రభుత్వాల విధానాలను వ్యతిరేకించడమంటే ప్రభుత్వ యంత్రాంగాన్ని బహిష్కరించటం కాదు. తద్వారా జరగాల్సిన మేలు కన్నా కీడే ఎక్కువ. అయితే.. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపేందుకు వేరే పద్ధతులున్నాయి. రాజకీయంగా ఏవైనా భిన్నాభిప్రాయాలుంటే అందుకు వేరే వేదికలను వినియోగించుకోవచ్చు. తెలంగాణ రాష్ట్ర విద్యావ్యవస్థకు దిక్సూచిగా, పెద్దన్నగా ఉన్న ఉస్మానియా విశ్వవిద్యాలయ పరిస్థితి గురించి మనం ప్రత్యేకంగా చర్చించుకోవాలి. ప్రతి సందర్భంలోనూ 'రాజకీయ నాయకత్వాన్ని అడ్డుకుంటాం, బహిష్కరిస్తాం' లాంటి నినాదాలు గత పదేళ్లలో ఎక్కువగా విన్నాం. ఇలాంటి వ్యాఖ్యలు ఉస్మానియా విశ్వవిద్యాలయం పట్ల సమాజంలో తప్పుడు అభిప్రాయాన్ని కల్గించే అవకాశం ఉంది. ఇది జాతీయ, అంతర్జాతీయ ర్యాంకింగ్‌లు, న్యాక్ గుర్తింపుపై ప్రభావం చూపుతుంది. విదేశాల్లోని విశ్వవిద్యాలయాల్లో సీటు పొందాలంటే ఇప్పుడున్న ప్రమాణాల ప్రకారం మన దేశంలోని విశ్వవిద్యాలయాల ర్యాంకింగ్‌లను, న్యాక్ గుర్తింపులను ప్రమాణంగా తీసుకుంటారు. ఫలితంగా ఇక్కడ చదువుకునే తెలంగాణ భూమి పుత్రుల భవిష్యత్తుపై నీలినీడలు కమ్ముకునే ప్రమాదం ఉంది.ఉస్మానియా విశ్వవిద్యాలయానికి తిరిగి పునర్వైభవం తీసుకురావాల్సిన బాధ్యత తెలంగాణ పౌర సమాజంపై ఉంది. వర్సిటీ పరిధిలో ఉన్న 730కి పైగా కళాశాలల్లో మూడున్నర లక్షల మంది విద్యార్థులు దాదాపు 175 విభిన్న కోర్సుల్లో విద్యాభ్యాసం చేస్తున్నారు. వారి బంగారు భవిష్యత్తుకోసం అవసరమైన నైపుణ్యాలను పెంపొందించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది. ఇందుకోసం విద్యార్థులు, అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు ఓ కార్యాచరణతో ముందుకు వెళ్లాలి. ప్రభుత్వాలను భాగస్వామ్యం చేస్తూ ఓయూను అభివృద్ధి పథంలో నడిపించే పంథాను అనుసరించాలి. ఇప్పటికే పదమూడేళ్లుగా బోధన, బోధనేతర సిబ్బంది నియామకాలు లేక రాష్ట్ర విశ్వవిద్యాలయాలు ఎదుర్కొంటున్న సవాళ్లను ప్రభుత్వ సహకారంతో అధిగమించాలి. ఏటికేడు ఆచార్యుల పదవీ విరమణలతో రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో క్రమేణా అధ్యాపకుల సంఖ్య ఐదో వంతుకు చేరింది. అవసరం మేరకు సదుపాయాలు లేక సమాజ సమగ్రాభివృద్ధిలో భాగస్వామ్యం కావాల్సిన ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు కొంత వెనకబడ్డా.. ఆధునిక పోటీని తట్టుకుని నిలబడగలిగాయి. క్లిష్ట పరిస్థితుల్లోనూ జాతీయ, అంతర్జాతీయ ర్యాంకింగుల్లో ఉస్మానియా తనదైన స్థాయిని దక్కించుకుంది. ఇక్కడి అధ్యాపకులు, ఉద్యోగులు, పరిశోధకులు, విద్యార్థుల కృషి, పట్టుదలే ఇందుకు కారణం. వారు పరిమిత వనరులతోనే పోటీ ప్రపంచాన్ని నెగ్గుకుంటూ అత్యుత్తమ ఉద్యోగాలు పొందుతున్నారు. అయితే.. ప్రస్తుత ప్రభుత్వం విశ్వవిద్యాలయాల్లో నియామకాలకు పచ్చజెండా ఊపటంతో పాటు అధ్యాపకుల పదవీవిరమణ వయస్సు 65 ఏళ్ళకు పెంచటం శుభపరిణామం. ఈ ఆర్థిక సంవత్సరానికి ఒక్క ఓయూకే రూ.542 కోట్ల బ్లాక్ గ్రాంట్‌తో పాటు మౌలికవసతుల కల్పనకు రూ.100 కోట్లు అదనంగా కేటాయించటం ద్వారా ఉన్నత విద్య పట్ల ప్రభుత్వ విధానం స్పష్టమైంది. ఈ సందర్భంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు విశ్వవిద్యాలయాల్లో పర్యటించటం ద్వారా మౌలికవసతుల కల్పనకు అవకాశం ఏర్పడింది.ఏ దేశ అభివృద్ధి కొలమానమైనా ఆ దేశ విద్యావ్యవస్థ నాణ్యతపై ఆధారపడి ఉంటుంది. మెరుగైన, నాణ్యమైన, నైపుణ్యాలతో కూడిన విద్యావ్యవస్థ కలిగిన దేశాలు, ప్రాంతాలు సమగ్రాభివృద్ధిలోనూ ముందు వరుసలో ఉంటాయి. అందుకే రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తు కోసం తపిస్తున్న ముఖ్యమంత్రి ఉస్మానియా విశ్వవిద్యాలయ పర్యటనను స్వాగతిద్దాం. రానున్న కాలంలో దేశంలోనే అత్యుత్తమ రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దే బృహత్తర కార్యంలో ఉస్మానియా విశ్వవిద్యాలయాన్నీ భాగస్వామ్యం చేద్దాం. ప్రభుత్వ ఆకాంక్షకు అనుగుణంగా ఉన్నత విద్యలో నైపుణ్యాలను మెరుగుపరుద్దాం. పరిశోధనలను పరుగులు పెట్టిద్దాం. అందుకు అవసరమైన మౌలిక వసతుల కల్పన, నియామకాల బాధ్యతను ప్రభుత్వం ముందు ఉంచుదాం. ఉస్మానియా విశ్వవిద్యాలయ ఖ్యాతిని ప్రపంచ యవనికపై ఎగరేద్దాం. ప్రపంచ ప్రతిష్ఠాత్మక మ్యాగజైన్ ఫోర్బ్స్ పబ్లిషర్ దివంగత మాల్కం ఫోర్బ్స్ చెప్పినట్లు.... 'విద్య యొక్క ఉద్దేశ్యం ఖాళీ మనస్సును విశాల మేధస్సుతో భర్తీ చేయడం'.

# సురవరం సుధాకర్‌రెడ్డి జ్ఞాపకార్థం ఏదైనా చేపడతాం

మొదటిపేజీ తరువాయి – విద్యార్థి నేత నుంచి జాతీయ స్థాయి నేతగా ఎదిగారు. పాలమూరు జిల్లా బిడ్డ జాతీయ స్థాయి నేతగా ఎదగటం గర్వకారణం. పాలమూరు జిల్లాకు వన్నె తెచ్చిన గొప్ప నేతల్లో సురవరం ఒకరు. అధికారం ఉన్నా లేకున్నా తన సిద్ధాంతాలను ఎప్పుడూ వీడలేదు. సురవరం కుటుంబానికి ఈ ప్రభుత్వం అండగా ఉంటుంది. సురవరం సుధాకర్‌రెడ్డి జ్ఞాపకార్థం ఏదైనా చేపడతాం. ఈ ప్రభుత్వం గొప్ప నేతల పేర్లను పలు సంస్థలకు పెట్టింది. సురవరం సుధాకర్‌రెడ్డి సేవలను కూడా అందరూ స్మరించుకునేలా చేస్తాం."– రేవంత్ రెడ్డి, తెలంగాణ సీఎం సేవాభావం ఎప్పటికీ గుర్తుంటుంది : అనంతరం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ సుధాకర్‌రెడ్డితో తనకు సుదీర్ఘ రాజకీయ సంబంధాలు ఉన్నాయని అన్నారు. గతంలో కలిసి పోరాటాలు చేసినట్లు గుర్తు చేశారు. సురవరం దేశ రాజకీయాల్లోనూ ప్రముఖ పాత్ర పోషించారన్నారు. ఎమ్మెల్యేగా, ఎంపీగా సేవలందించారని తెలిపారు. ఢిల్లీలో వివిధ ప్రభుత్వాలు ఏర్పాటు చేసినప్పుడు, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం చేసిన ఉద్యమంలో, ఇతర అనేక సందర్భాల్లో కలిసి పోరాడినట్లు వివరించారు. తానంటే సుధాకర్‌రెడ్డికి ప్రత్యేక అభిమానం ఉండేదని, ఆయన్ను జీవితంలో ఎప్పుడూ మరచిపోలేనని అన్నారు. ఆయన సేవాభావం ఎప్పటికీ గుర్తుంటుందని తెలిపారు."సురవరం సుధాకర్‌రెడ్డి మృతి బాధాకరం. సురవరం సుధాకర్‌రెడ్డితో సుదీర్ఘ రాజకీయ సంబంధాలున్నాయి. ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమాల్లో కలిసి పోరాటాలు చేశాం. దేశ రాజకీయాల్లో సురవరం సుధాకర్‌రెడ్డి ప్రముఖ పాత్ర పోషించారు. సురవరం సుధాకర్‌రెడ్డి మృతి దేశం, రాష్ట్రానికి తీరని నష్టం. సురవరం సుధాకర్‌రెడ్డి సేవాభావం ఎప్పటికీ గుర్తుండిపోతుంది."– చంద్రబాబు నాయుడు, ఏపీ సీఎం సుధాకర్‌రెడ్డి భౌతికకాయం గాంధీ మెడికల్ కళాశాలకు అప్పగింత : కమ్యూనిస్టు దిగ్గజం సురవరం సుధాకర్?రెడ్డి అంతిమయాత్ర ముగిసింది. తెలంగాణ ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంతిమయాత్ర నిర్వహించారు. గౌరవ సూచకంగా పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు. ముఖ్దూం భవన్? నుంచి గాంధీ మెడికల్ కళాశాల వరకు అంతిమయాత్ర కొనసాగింది. 'కామ్రేడ్? అమర్ రహే' సీపీఐ కార్యకర్తలు, నాయకులు నినదాలు చేశారు. సురవరం సుధాకర్?రెడ్డి భౌతికకాయాన్ని గాంధీ మెడికల్ కళాశాలకు అప్పగించారు. గతకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సురవరం సుధాకర్?రెడ్డి శుక్రవారం రాత్రి హైదరాబాద్ గచ్చిబౌలిలోని కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే.

# సద్దాం హుస్సేన్, పుతిన్‌లానే మోదీ ఎన్నికల్లో గెలిచారు

మొదటిపేజీ తరువాయి – ఈ సమస్యపై మాట్లాడారు. మన రాష్ట్రంలోని అన్ని ప్రతిపక్షాలు ఈ ప్రశ్నను తీవ్రంగా పరిగణిస్తున్నాయి. మహారాష్ట్ర ప్రజలు కూడా గత ఎనిమిది నెలలుగా దీని గురించి ఆలోచిస్తున్నారు. మరోవైపు దేవేంద్ర ఫడణవీస్?, అయన మురా ప్రజలు తమకు అనుకూలంగా ఓట్లు వేశారని అబద్ధాలు చెబుతున్నారు" అని సంజయ్ రౌత్ పేర్కొన్నారు. బాలాసాహెబ్? ఠాక్రే ఉన్న సమయంలో (40 ఏళ్ల క్రితం) పాకిస్థాన్?కు చెందిన జావేద్ మియాందాద్?ను వెంగ్?సర్కార్? మాతోశ్రీకి తీసుకువచ్చాడు. దీనిపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్? విమర్శలు గుప్పించారు. పాక్? క్రికెటర్?ను మాతోశ్రీకి ఎవరు ఆహ్వానించారు? అని ఆయన ప్రశ్నించారు. దీనిపై సంజయ్ రౌత్ మాట్లాడుతూ, "దేవేంద్ర ఫడణవీస్? ఒక తెలివితక్కువ మూరు?డు. బీజేపీ కూడా అలాంటిదే. కొంత మందికి మోకాళ్లలో మెదడు ఉంటుంది. కానీ ఈ మూరు?లకు మోకాళ్లలో కూడా మెదడు ఉండదు. శివసేన అధినేత బాలాసాహెబ్? ఠాక్రేపై నేను తీసిన సినిమా వారు చూడాలి. ఆ సమయంలో బాలాసాహెబ్ ఠాక్రే ఇంటర్వ్యూలను కూడా వారు చూడాలి. బాలాసాహెబ్? రాసిన 'ఏక్? వచన్?' పుస్తకంలో తన భావాల గురించి స్పష్టంగా చెప్పారు. ఆ సమయంలో ఇండియా-పాక్ మ్యాచ్?ను వ్యతిరేకించవద్దని బాలాసాహెబ్? ఠాక్రేను అభ్యర్థించడానికి మియాందాద్? వచ్చాడు. కానీ బాలాసాహెబ్ అందుకు ఒప్పుకోలేదు. 'రక్తం, నీరు ఒకేసారి ప్రవహించవు. అలాంటిది భారత్?, పాక్? మధ్య క్రికెట్? జరుగుతుందా? మీరు అతిథిగా వచ్చారు. టీ తాగి వెళ్లిపోండి' అని మియాందాద్? ముఖం మీదే బాలాసాహెబ్ అన్నారు. దీనికి వెంగ్?సర్కార్ సాక్షి. ఆయననే మీరు అడగండి. మీ నరేంద్ర మోదీలా అమెరికా అధ్యక్షుడు ట్రంప్? ముందు, పాకిస్థాన్, చైనాల ముందు తన తోకను చూపించలేదు" అని పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారు. వారి భర్యల కుంకుమ తుడిచిపెట్టుకపోయింది. బాధిత మహిళలు మీకు సోదరీమణులు కాదా? ఇలాంటి తరుణంలో మీరు భారత్?-పాక్ మ్యాచ్?ల జరపడానికి మీరు సుముఖంగా ఉన్నారా? అని బీజేపీకి సూటి ప్రశ్న వేశారు సంజయ్ రౌత్. అలాగే మహారాష్ట్రలో ప్రజలు ఎలాంటి ఆహారం తినాలో బీజేపీ చెప్పలేదని ఆయన స్పష్టం చేశారు. అలాగే బాలాసాహెబ్ థోరట్?? గురించి సంగ్రామ్ బాపు చేసిన ప్రకటనను సంజయ్ రౌత్? తీవ్రంగా ఖండించారు. ప్రస్తుతం ఆధ్యాత్మికతలో మాఫియా ప్రమేయం పెరిగిపోయింది. కొంత మంది గూండాలు కూడా ఆధ్యాత్మిక ముసుగు వేసుకున్నారు. ఇది మహారాష్ట్ర సంప్రదాయం కాదు. ముఖ్యమంత్రి దీనిని ఖండించాలి అని ఆయన అన్నారు.

# ఓట్ల చోరీ' తరువాత అధికారాన్ని చోరీ చేసే పనిలో బీజేపీ ఉంది

మొదటిపేజీ తరువాయి – వారు పదవి కోల్పోయేలా కేంద్ర ప్రభుత్వం ఇటీవల లోక్‌సభలో మూడు బిల్లులు ప్రవేశపెట్టింది. వాటిని ఉద్దేశించి ఖర్గే మాట్లాడుతూ, 'ఈ బిల్లులు పౌరులు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని కూల్చివేయడానికి ఈడీ, సీబీఐ లాంటి సంస్థలకు అవకాశం కల్పిస్తాయి. ఇది ప్రజాస్వామ్యంపై బుల్డోజర్ నడపడం లాంటిది' అని పేర్కొన్నారు. హరియాణా, మధ్యప్రదేశ్‌లో నూతనంగా నియమితులైన డీసీసీ అధ్యక్షులకు దిల్లీలోని ఇందిరా భవన్‌లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఖర్గే బీజేపీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఓటు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్?ఐఆర్?) ద్వారా ఓట్లను తొలగించే ప్రక్రియను బీజేపీ మున్ముందు కొనసాగిస్తుందని, వాటి పట్ల జిల్లా అధ్యక్షులు అప్రమత్తంగా ఉండాలని ఖర్గే సూచించారు. రాహుల్ గాంధీ చేపడుతున్న 'ఓటు అధికార్ యాత్ర' నుంచి ప్రజలను పక్కదోవ పట్టించేందుకు ప్రధాని మోదీ చొరబాటుదారుల అంశాన్ని లేవనెత్తారని మండిపడ్డారు. అవినీతి గురించి మాట్లాడుతున్న ప్రధాని అక్రమాలు చేసిన వారందరినీ పార్టీలో చేర్చుకొని మంత్రులు చేశారని ఖర్గే ఆరోపించారు.ఈ సందర్భంగా, సంస్థాగతంగా కాంగ్రెస్?ను బలోపేతం చేయాలని ఖర్గే డీసీసీ అధ్యక్షులకు సూచించారు. బూత్?, మండల్ కమిటీలను ఏర్పాటు చేయడంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ ప్యానెల్?లోని వ్యక్తులు పార్టీకి విధేయులుగా ఉండేలా, కాంగ్రెస్ సిద్ధాంతం నుంచి చలించకుండా చూసుకోవాలని ఖర్గే సూచించారు. ఎవరు ప్రలోభపెట్టినా, కాంగ్రెస్?కు విధేయులుగా ఉండే వ్యక్తులు పార్టీకి అవసరం అని నొక్కి చెప్పారు. అంతేకాదు, 'జిల్లా అధ్యక్షులకు ప్రాధాన్యం ఇవ్వకుండా పార్టీని తిరిగి అధికారంలోకి తేలేమని నేను, రాహుల్ గాంధీ గ్రహించాము. అందుకే డీసీసీలకు ప్రాధాన్యం కల్పిస్తున్నాం' అని ఖర్గే తెలిపారు."కర్ణాటకలోని మహాదేవపురలో ఓట్ల చోరీ గురించి మాకు ఆరు నెలల పరిశోధన తర్వాత తెలిసింది. దీని గురించే రాహుల్ గాంధీ వివరణాత్మకంగా ప్రజెంటేషన్ ఇచ్చారు. ఇప్పుడు బిహార్?లో బీజేపీ, ఈసీ కలిసి ఎస్?ఐఆర్ అనే కొత్త ఎత్తుగడను వేశాయి. అయితే దీనికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. పార్లమెంట్?లో ఈ అంశంపై చర్చించాలని మేము కోరాం. కానీ ఓటు చోరీ చర్చ జరగకుండా బీజేపీ జాగ్రత్తపడింది. ఇకపై ఎస్?ఐఆర్ వంటి స్కీమ్?లతో బీజేపీ మన ప్రజల ఓట్లను తొలగించే ప్రయత్నం చేస్తూనే ఉంటుంది. కనుక కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దీనిపై చాలా అప్రమత్తంగా ఉండాలి. బీజేపీ వ్యక్తులు, బీఎల్?ఓలు మన ప్రజల పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగిస్తే, వెంటనే వారిని పట్టుకోవాలి.



ఈ దేశంలో ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కాంగ్రెస్ ఇచ్చిన గిఫ్ట్ అని చెప్పాలి. ఎందుకంటే రాజీవ్ గాంధీ ఓటు హక్కు వయస్సును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించారు. దీని ద్వారా ప్రజాస్వామ్యంలో యువత పాల్గొనేలా చేశారు" అని మల్లికార్జున ఖర్గే చెప్పారు."మన దేశంలో ప్రతిపక్ష నేతలపై ఈడీ, సీబీఐలు 193 కేసులు పెట్టాయి. కానీ వాటిలో కేవలం రెండు కేసుల్లో మాత్రమే నిందితులు దోషులుగా తేలారు. సీబీఐ చాలా మంది ముఖ్యంత్రులు, మంత్రులను అరెస్ట్ చేసి నెలల తరబడి జైలులో ఉంచింది. కానీ ఇప్పుడు తన వద్ద ఎలాంటి ఆధారాలు లేవని చెబుతోంది. ఒక వేళ కేంద్రం తెచ్చిన బిల్లులు పార్లమెంట్?లో పాస్? అయితే, విపక్ష నేతలను అరెస్టులు అనే ఆయుధంతో బీజేపీ తొలగించే ప్రయత్నం చేస్తుంది" అని ఖర్గే ఆరోపించారు. కేంద్రం తెచ్చిన బిల్లుల ప్రకారం, కనీసం ఐదు సంవత్సరాల జైలు శిక్ష విధించదగిన నేరాలపై ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు, మంత్రులు అరెస్ట్ అయితే, వారు వరుసగా 30 రోజులు కస్టడీలో ఉంటే, వారు 31వ రోజున తమ పదవులు కోల్పోతారు.

## ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై చంద్రబాబు సీరియస్




యూరియాను వ్యవసాయేతర పనులకు తరలించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి ఎరువులను పక్కదారి పట్టిస్తే, వారిపై తక్షణమే కేసులు నమోదు చేయాలని తేల్చిచెప్పారు. క్షేత్రస్థాయిలో విజిలెన్స్ తనిఖీలను ముమ్మరం చేసి, ఎప్పటికప్పుడు యూరియా నిల్వలను పర్యవేక్షించాలని చంద్రబాబు సూచించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, ప్రైవేటు డీలర్లకు కేటాయింపులు తగ్గించి, ప్రభుత్వ రంగ సంస్థ అయిన మార్క్‌ఫెడ్ ద్వారా ఎరువుల సరఫరాను గణనీయంగా పెంచాలని కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో ఎక్కడా ఎరువుల కొరత రాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని ఆయన పునరుద్ఘాటించారు.

## ఉక్రెయిన్ కు అమెరికా భారీగా ఆయుధ సాయం...



అవసరమైన నిధులను యూరోపియన్ దేశాలు సమకూరుస్తుండగా, రాబోయే ఆరు వారాల్లో క్షిపణులు ఉక్రెయిన్‌కు చేరనున్నాయి. 240 నుంచి 450 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగల సామర్థ్యం ఈ క్షిపణులకు ఉంది. అయితే, వీటి వినియోగంపై అమెరికా నియంత్రణ ఉంచడం గమనార్హం. ఇప్పటికే రష్యాలోని లక్ష్యాలపై దాడి చేయడానికి అమెరికా అందించిన లాంగ్-రేంజ్ ఆర్మీ టాక్టికల్ మిస్సైల్ సిస్టమ్స్ వాడకాన్ని పెంటగాన్ నిరోధిస్తోందని, ఇది కీవ్ ప్రతిదాడుల సామర్థ్యాన్ని పరిమితం చేస్తోందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. తాజా సాయంలో భాగంగా అమెరికా మొత్తం 32.2 కోట్ల డాలర్ల ప్యాకేజీని ప్రకటించింది. ఇందులో 17.2 కోట్ల డాలర్లను ఉపరితలం నుంచి గగనతలానికి ప్రయోగించే క్షిపణి వ్యవస్థల కోసం, మరో 15 కోట్ల డాలర్లను ఆర్మర్డ్ వాహనాల నిర్వహణ కోసం కేటాయించనున్నట్లు అమెరికా విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. ఇటీవల ఉక్రెయిన్‌పై రష్యా దాడులు మళ్లీ తీవ్రతరం కావడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్నారు

## ఏపీలో రానున్న మూడు రోజులు భారీ వర్షాలు

ఉండనున్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వివరించారు.శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. మిగిలిన జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, నెల్లూరు, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు కురిసే అవకాశం ఉందన్నారు. మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ తెలిపారు.

## పార్టీ మారిన ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్



పార్టీ ఫిరాయింపులపై సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పుతో కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలలో ఓటమి భయం మొదలైందని కేటీఆర్ అన్నారు. అందుకే వారు రాజీనామా చేసేందుకు వెనుకాడుతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకుల బ్లాక్ మెయిల్ దందాల కోసమే 'హైడ్రా' వ్యవస్థ పనిచేస్తోందని, దాని ఆగడాల వల్ల ఒకప్పుడు దేశానికే తలమానికంగా ఉన్న హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం కుప్పకూలిపోయిందని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేసిన అప్పు కంటే, రేవంత్ రెడ్డి కేవలం 20 నెలల కాలంలోనే ఎక్కువ అప్పులు చేశారని విమర్శించారు. అభివృద్ధి గురించి మాట్లాడే ధైర్యం రేవంత్ రెడ్డికి ఉందా అని కేటీఆర్ నిలదీశారు. గతంలో కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ అభివృద్ధి, సంక్షేమంలో పరుగులు పెట్టిందని కేటీఆర్ గుర్తుచేశారు. 2014లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో బీఆర్ఎస్‌కు కేవలం ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నప్పటికీ, కేసీఆర్ నాయకత్వంలో ఆరు నెలల్లోనే విద్యుత్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించామని తెలిపారు. దీంతో నగరంలో ఇన్వర్టర్లు, జనరేటర్ల అవసరమే లేకుండా పోయిందన్నారు. కులం, మతం, ప్రాంతం పేరుతో రాజకీయాలు చేయకుండా హైదరాబాద్‌ను అన్ని వర్గాల ప్రజలు అన్నదమ్ముల్లా కలిసి ఉండేలా అభివృద్ధి చేశామని చెప్పారు. హిందూ, ముస్లిం, క్రైస్తవ పండుగలకు సమ ప్రాధాన్యత ఇస్తూ మతసామరస్యాన్ని కాపాడామని అన్నారు. అందుకే 2023 ఎన్నికల్లో హైదరాబాద్ ప్రజలు కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా ఇవ్వకుండా గులాబీ జెండాకే పట్టం కట్టారని ఆయన పేర్కొన్నారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యేతో సహా పార్టీ మారిన వారంతా ప్రజల కోసం కాదని, కేవలం తమ స్వార్థ ప్రయోజనాలు, ఆర్థిక లాభాల కోసమే కాంగ్రెస్‌లో చేరారని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిజంగా ప్రజలకు మేలు చేసి ఉంటే, ఉప ఎన్నికల్లో పోటీ చేసి గెలిచి చూపించాలని ఆయన పునరుద్ఘాటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం టైంపాస్ మాటలు చెబుతూ, కేసీఆర్‌పైన, తనపైన కేసులు పెడతామని పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారని విమర్శించారు. నాయకులు పార్టీని మోసం చేసి వెళ్లినా, బీఆర్ఎస్ కార్యకర్తలు మాత్రం గులాబీ జెండాను గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటున్నారని కేటీఆర్ ప్రశంసించారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ సత్తా ఏంటో చూపిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన

- 54 సంవత్సరాల కళ సాకారం అవుతున్న వేళా
- పండగల రోడ్డు విస్తరణకు శంకుస్థాపన
- రాజన్న ఆలయ అభివృద్ధికి రోడ్డు విస్తరణతో శ్రీకారం
- ఆలయ నిర్మాణంపై సీఎం ప్రత్యేక శ్రద్ధ
- ఆలయ నిర్మాణానికి రూ. 150 కోట్లు మంజూరు
- మూలవాగు నుంచి ఆలయ వరకు ఉన్న రోడ్డు నిర్మాణ పనులకు రూ. 6 కోట్ల 50 లక్షలతో శంకుస్థాపన
- ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్





**వేములవాడ,ఆగష్టు 24 (తెలంగాణ సేన) :** వేములవాడ పట్టణంలోని మూలవాగు వంతెన నుండి రాజన్న ఆలయం వరకు రూ. 6.50 కోట్లతో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించిందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రాజన్న ఆలయ అభివృద్ధిని పట్టించుకోలేదని, బడ్జెట్‌లో నిధులు కేటాయించకుండా భక్తులను మోసం చేశారని ఆయన విమర్శించారు. గత 54 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న రోడ్డు వెడల్పు పనులను ప్రస్తుతం ప్రారంభించడం జరిగిందని చెప్పారు. కొత్తగా విస్తరిస్తున్న ఈ రోడ్డు 80 అడుగుల వెడల్పుతో ఉంటుందని, దీని కోసం రూ. 47 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. రోడ్డు విస్తరణలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టం ద్వారా నష్టపరిహారం చెల్లించడం జరిగిందని, వారి త్యాగం వెలకట్టలేనిదని అన్నారు. ఈ రోడ్డుకు ఇరువైపులా డ్రెయినేజీలు, అత్యాధునిక లైటింగ్ వ్యవస్థలు కూడా ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు.రాజన్న ఆలయ అభివృద్ధికి ఈ ప్రభుత్వం రూ. 150 కోట్లు కేటాయించిందని, త్వరలో రూ. 76 కోట్లతో మొదటి దశ అభివృద్ధి పనులు ప్రారంభమవుతాయని శ్రీనివాస్ వెల్లడించారు. ఇప్పటికే రూ. 35 కోట్లతో అన్నదాన సత్రం నిర్మాణానికి టెండర్లు పూర్తయ్యాయని, త్వరలో పనులు ప్రారంభమవుతాయని ఆయన చెప్పారు. వేములవాడ పట్టణాన్ని, రాజన్న ఆలయాన్ని రెండు కళ్ళలా అభివృద్ధి చేసి, టెంపుల్ సిటీగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా ఎస్పీ మహేష్ బి గితే, ఆలయ ఈవో రాధా భాయి, మార్కెట్ కమిటీ చైర్మన్లు రొండి రాజు, చెలకల తిరుపతి,మున్సిపల్ కమిషనర్ అన్వేష్, జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు,వేములవాడ పట్టణ ప్రజలు, రాజన్న భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదివాసి హక్కుల కార్పోరేటీకరణ కగార్ హత్యకాండ కాల్పుల విరమణ బహిరంగ సభను జరగకుండా అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

లంబాడీ హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్) జిల్లా అధ్యక్షుడు ఆంగోత్ చందులాల్.



**మహబూబాబాద్ :** ఆదివాసి హక్కులు -కార్పొరేటీ కరణ కగార్ హత్యాకాండ -కాల్పుల విరమణ అంశంపై అంబేద్కర్ భవన్ వరంగల్ లో తలపెట్టిన బహిరంగ సభను ప్రభుత్వం నిరంకుశంగా అనుమతించకపోవడం రాత్రి నుండి అలంపూర్ నుండి ఆదిలాబాద్ వరకు అరెస్టులు నిర్బంధాలు ప్రజాస్వామ్య హక్కులను తుంగలో తొక్కుతున్నారని లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆంగోత్ చందులాల్ అన్నారు. సందర్భంగా ఒక ప్రకటన విడుదల చేశారు.జీవించే హక్కును సభ నిర్వహణ హక్కులను ప్రసాదించిన రాజ్యాంగ స్పూర్తికి వ్యతిరేకంగా ప్రభుత్వాలు ఏకపక్ష అణిచివేతను ఖండిస్తూ ప్రకటన విడుదల చేశారు. అదేవిధంగా నాయకులు ఆదివాసి హక్కుల పైన పోరాటం చేస్తున్న నాయకులను అరెస్టు చేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అదేవిధంగా అరెస్టు లతో ఉద్యమాలు ఆపలేరని అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆంగోత్ చందులాల్ డిమాండ్ చేశారు.

# శ్రీ వెంకటేశ్వర దేవాలయ కమిటీఎన్నిక



**మహేశ్వరం, తెలంగాణ సేన న్యూస్ :** అమీర్‌పెట్ గ్రామం మహేశ్వరం మండలం రంగారెడ్డి జిల్లా నూతన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షులు గా కరన్ కోట్ మల్లికార్జున్ ఎన్నుకోబడిన జరిగినది. ఆదివారం శ్రీ వీరాంజనేయ స్వామి వారి సన్నిధిలో పెద్దల సమక్షంలో ,ప్రధాన కార్యదర్శిగా ఆవుల అశోక్, కోశాధికారిగా బస్వా యాదయ్య గౌడ్ నిర్ణయించడం అయినది ,ఈ యొక్క కార్యక్రమంలో మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య,ఆవుల యాదయ్య మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మరియు మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్ మాజీ వార్డ్ మెంబర్స్ సభ్యులు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# బూటకపు నాయకుల మాటలు చెల్లవు

మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రావుల గంగారెడ్డి



**ముధోల్:ఆగష్టు 24:తెలంగాణ సేన న్యూస్ :** ముధోల్: బూటకపు నాయకుల మాటలు ఇక చెల్లవని మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల గంగారెడ్డి అన్నారు. రోడ్డు నిర్మించకుండానే నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని చేసిన తప్పుడు నాయకుల వ్యాఖ్యలను ఖండిస్తూ కౌంటర్ గా ఆదివారం ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కొంతమంది నాయకులు తాము చేస్తున్న అభివృద్ధి ఓర్చుకోలేక ఇలాంటి తప్పుడు ప్రచారానికి తెరలేపారు.బూటకపు నాయకులు చెప్పిన తప్పుడు మాటలను కొంతమంది వ్యక్తులు నిజనిర్ధారణ చేయకుండా ప్రచురించడంతో ఏ తప్పు చేయని పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించిన ఏఈ సస్పెండ్ కు గురి కావడం జరిగింది. రోడ్డు నిర్మించకుండానే 7 లక్షల రూపాయల నిధులు స్వాహా చేశారన్న ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లేవు.సాంకేతికంగా కొంత తప్పు జరిగిందే తప్ప తాము కానీ ,అధికారులు కానీ ఎలాంటి అవినీతికి పాల్పడలేదని రోడ్డు మంజూరు అయిన నాటి నుండి నేటి వరకు ఉన్న నిజ నిర్ధారణ ప్రతిపాదన పత్రాలను సమావేశంలో చూపించారు.తాము అభివృద్ధిని చేసే వాళ్లము తప్ప ప్రభుత్వ సొమ్మును కాజేసే వ్యక్తులం కామన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు మండలంలోని పలు గ్రామాల్లో 70 లక్షల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు.దమ్ముంటే తమతో రాజకీయంగా పోటీపడాలన్నారు. అధికారులను,మీడియా వాళ్ళని తప్పుడు దోవ పట్టిస్తున్న ఇలాంటి నాయకులను సంబంధిత పార్టీ నుండి బహిష్కరించాలని కోరారు. ఇతరులను బద్నాం చేస్తామంటే తాము ఊరుకోబోమని ప్రజలు సైతం గమనించి తగిన శాస్తి చెపుతారన్నారు.ఇప్పటికైనా మారి సరైన మార్గంలో నడవాలని లేనియెడల చేసిన మాయలకు చెల్లుబాటు తప్పదన్నారు. తప్పు చేయని ఏఈ ని సర్వీస్ లో తీసుకోవాలి.లిజిల్లా కలెక్టర్ కు విన్నవించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు రావుల శ్రీనివాస్ నిధుల దుర్వినియోగం పై ఏ తప్పు చేయని ఏఈ ని వెంటనే విధుల్లో తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు విన్నవించారు. నిధులు స్వాహా అయినట్లు వచ్చిన తప్పుడు ఆరోపణల్లో ఎలాంటి వాస్తవంలేదని సరైన పత్రాలతో విలేకరుల సమావేశంలో ఉద్ఘాటించారు.నిరుపేద కుటుంబం నుండి వచ్చి కొత్తగా ఉద్యోగంలో చేరిన ఉద్యోగిపై చేయని తప్పుకి శిక్ష విధించడం సరికాదని ఉన్నతాధికారులు గమనించాలని పేర్కొన్నారు.ఎన్నో లక్షల రూపాయల చేసిన పనులకు ఆన్లైన్ లో ఇప్పటి వరకు నమోదు చేసుకోలేదు చేయని పనికి ఎలా ఆన్లైన్ చేసుకుంటా మన్నారు.అభివృద్ధి పట్ల ఎంతో చిత్త శుద్ధితో పని చేస్తున్నామని తెలిపారు.తాము ప్రభుత్వానికి ఎలాంటి మచ్చ రాకుండా వ్యవహరిస్తున్నామన్నారు.ప్రభుత్వ దిశా నిర్దేశంతోనే ముందుకెళు _న్నామే తప్ప ఎలాంటి బూటకపు వ్యవహారాలకు పాల్పడటంలేదని వెల్లడించారు.ఈ వ్యవహారంలో ఎలాంటి అవినీతి జరగలేదని సంబంధిత శాఖ అధికారులు నిజ నిర్ధారణలు నిరూపించి సాటి ఉద్యోగుడిని కాపాడుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిరాశ్రయులు, అనాధలకు 283వ అన్నదాన కార్యక్రమము



**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ :** హైదరాబాద్ మహా నగరంలో రోడ్ల పక్కన ఫుట్ పాత్ల మీద ఆకలితో అలమటిస్తూ జీవనం సాగిస్తున్న అనాథలు, నిరాశ్రయులను గుర్తించి 283వ అన్నదాన కార్యక్రమము నిర్వహించాము, ప్రతి ఆదివారం మా కోసం రకరకాల సేవ కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని అనాథలు, నిరాశ్రయులు స్కై ఫౌండేషన్ కు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని, సేవ సభ్యులు అఖిల్, హరీష్, శుభం మొదలగువాళ్ళు పాల్గొన్నారు.

# ఆగష్టు 26న మహాత్మ జ్యోతిబా పూలే దంపతుల విగ్రహావిష్కరణ

- అట్టడుగు ప్రజల ఆశాకిరణం మహాత్మ జ్యోతిబా పూలే
- జ్యోతిబా పూలే దంపతుల విగ్రహావిష్కరణ కార్యక్రమం జయప్రదం చేయండి
- హాజరుకానున్న మంత్రి పొన్నం ప్రభాకర్,విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి
- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు



**రాజన్న సిరిసిల్ల,ఆగష్టు 24 (తెలంగాణ సేన) :** అట్టడుగు ప్రజల ఆశాకిరణం మహాత్మ జ్యోతిబా పూలే అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బీసీ భవనంలో ఆదివారం రోజున పర్శ హన్మాండ్లు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని గ్రంథాలయం వద్ద ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిబా పూలే దంపతుల విగ్రహాల ఆవిష్కరణ ఈనెల 26 న మంగళవారం రోజున ఉన్నదని బీసీ సంక్షేమ సంఘం నాయకులు, శ్రేణులు, బీసీ కుల సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పర్శ హన్మాండ్లు పిలుపునిచ్చారు. మహాత్మ జ్యోతిబాపూలే దంపతుల విగ్రహావిష్కరణలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి లు పాల్గొంటారని పర్శ హన్మాండ్లు అన్నారు.మహాత్మ జ్యోతిబా పూలే దంపతులు అణగారిన వర్గాల కొరకు అనేకమైన త్యాగాలు చేశారని అవమానాలు ఎదుర్కొన్నారని దాడులకు గురైనారని అయినా ధైర్యంతో ఆ ప్రజల చైతన్యానికి విద్యావ్యాప్తికి ఎంతో కృషి చేశారని అన్నారు. అటువంటి మహనీయుల విగ్రహావిష్కరణలో బాధ్యతగా బీసీ శ్రేణులు పాల్గొనాలని ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు తడుక కమలాకర్, కోడం రవీందర్, చొక్కి కైలాసం, కూర ఆంజనేయులు, బోయిన శ్రీనివాస్, ఇల్లంతకుంట తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# దాతృత అనేది దైవ సంకల్పం

ఎస్ఐ రాజ్ కుమార్







**కొత్తగూడ తెలంగాణ సేన :** బాధిత కుటుంబానికి అండగా నిలిచిన అక్షర సైనికులు! టీయూడబ్ల్యూజే (ఐజేయూ) మండల కమిటీ నిప్రత్యేకంగా అభినందనలు తెలిపిన ఎస్సై రాజ్ కుమార్ మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం కేంద్రం కు చెందిన సందీప్ కుటుంబానికి టీయూడబ్ల్యూజే (ఐజేయూ) మండల కమిటీ అధ్యక్షులు షేక్ సల్మాన్ ఆధ్వర్యంలో ఒక క్వింటన్ 25 కిలోలు బియ్యంను కొత్తగూడ ఎస్సై రాజ్ కుమార్ చేతుల మీదగా బాధిత కుటుంబాలకు అందచేశారు ఈ సందర్భంగా ఎస్సై రాజ్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులు కేవలం వార్తలు రాసేవాళ్లు కాదు,ప్రజల కష్టాల్లో ముందుండి అండగా నిలిచే అక్షర యోధులు లని ఇలాంటి హృదయపూర్వక సేవా భావం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి" అని అన్నారు.సహాయం చేసిన జర్నలిస్టులకు ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐజేయూ జిల్లా నాయకులు జంగాల వినయ్ కుమార్, మహమ్మద్ అజ్మీర్, శెట్టి పరశురాములు, మండల ఉపాధ్యక్షులు గోగు విజయకుమార్, ప్రచార కార్యదర్శి తీగల ప్రేమ్ సాగర్,నరేష్, ముఖ్య సలహాదారులు బొజ్జ సునీల్, చాపల శ్రీనివాస్, నాంపల్లి రాజ్ కుమార్, తాటి సుదర్శన్, బిక్షపతి,రాకేష్, ఉబ్బని శ్రీహరి, శ్రీనివాస్, దేవేందర్, వెంకటేశ్వర్లు, ఏజాజ్ అలీ,అశోక్, గ్రామ పెద్దలు కంగాల నాగేశ్వరావు, గ్రామ పెద్దలు యువ నాయకుడు బానోత్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు తాగే నీళ్లలో పురుగుల మందు కలిపిన ఉపాధ్యాయులను శాశ్వతంగా తొలగించి కఠినంగా శిక్షించాలి

ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్



**నర్సంపేట తెలంగాణ సేన :** భూపాలపల్లి జిల్లా అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో శుక్రవారం పాఠశాల ఉపాధ్యాయులతో పాటు వంట మనిషి కలిసి పురుగుల మందు(మోనోక్రోటోఫాస్) ను విద్యార్థులు త్రాగే మంచి నీళ్లలో కలిపడంతో ఆ నీళ్లను తాగిన 11 మంది విద్యార్థులు అస్వస్థతకు గురి కావడంతో భూపాలపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించిన వారిని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్, ఉత్తర తెలంగాణ ఇంచార్జ్ కొరిపెల్లి ప్రశాంత్ లు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించారు. అనంతరం జరిగిన సంఘటన గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు రాజేందర్ మంచి నీటిలో పురుగుల మందు(మోనోక్రోటోఫాస్) ను కలపడంతో ఆ నీటిని త్రాగి అస్వస్థతకు గురయ్యామని విద్యార్థులు తెలిపారని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించుకోవాలనే ఉద్దేశంతో వసతి గృహాల్లో, రెసిడెన్షియల్ పాఠశాలలకు పంపిస్తే అక్కడ పనిచేసే ఉద్యోగులు వారి పంతాలకు అభం శుభం తెలియని అమాయకపు విద్యార్థుల ప్రాణాలను సైతం తీయడానికి ఒడి గట్టిన ఉద్యోగులను సస్పెండ్ చేయడం వల్ల సమస్య పరిష్కారం కాదని ప్రభుత్వ ఉద్యోగం నుండి శాశ్వతంగా తొలగించి కఠినంగా శిక్షించాలని డ్యాగల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వం వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఆర్ సి ఉత్తర తెలంగాణ ఇంచార్జ్ కొరిపెల్లి ప్రశాంత్, భూపాలపల్లి జిల్లా చైర్మన్ భూక్య సురేష్ నాయక్, వరంగల్ జిల్లా కౌన్సిల్ మెంబర్లు గుండు బాబ్జీ, మేరుగు శంకర్ లింగం, బానోతు నరేష్, గంట రాజయ్య, కొర్రి శ్రీనివాస్, నాంపల్లి కుమార్, సంకె మధూకర్, కారెంగుల బాబురావు, గడ్డం రాజు లు పాల్గొన్నారు.

# అల్లాడి ఎల్లయ్య పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు





**కొత్తగూడ తెలంగాణ సేన :** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రం వేలుబెల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు అల్లాడి రాజు ( గ్రామీణ ఆదర్శ వైద్యులు ) వారి తండ్రి అల్లాడి ఎల్లయ్య అనారోగ్యంతో స్వర్గస్తులైనారు నేడు అల్లాడి ఎల్లయ్య భౌతికకాయానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళు లర్పించిన కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్జ సారయ్య.ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్ (మాజీ) వజ్జ వెంకటలక్ష్మి సురేందర్ రాష్ట్ర రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ తెలంగాణ చల్ల నారాయణరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు లావణ్య వెంకన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎక్స్ ఎంపీపీ కొత్తగూడ బానోత్ విజయ రూప్సింగ్. కొత్తగూడ మాజీ పులుసం పుష్పలత శ్రీనివాస్. మాజీ ఎంపిటిసి బైరబోయిన సదానందం కందుల సందీప్ కాంగ్రెస్ పార్టీ ఎన్ రోలర్ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కాయితోజు ఉపేంద్ర చారి చొప్పరి కుమార్ హంస వెంకట్ నారాయణ బొజ్జ జంపయ్య. రాజు మరియు వేలుబెల్లి గ్రామ కమిటీ నాయకులు నివాళులర్పించారు.

# స్థానిక ఎన్నికలలో ఆదివాసులకే సీట్లు కేటాయించాలి

## తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంగగారి భూమయ్య డిమాండ్



**నిర్మల్: ఆగష్టు 24:తెలంగాణ సేన న్యూస్ :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని పెన్షనర్ భవనంలో ఆదివారం రోజున తుడుం దెబ్బ జిల్లా అత్యవసర సమావేశం వర్కింగ్ ప్రెసిడెంట్ సుంచు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంగగారి భూమయ్య మాట్లాడుతూ, స్థానిక ఎన్నికలలో ఆదివాసులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్టీ రిజర్వేషన్ ఉన్న స్థానాలలో ఆదివాసులకే సీట్లు కేటాయించి, వారిని గెలిపించడానికి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆదివాసీ తెగలకు సీట్లు కేటాయించిన పార్టీలకే పూర్తిస్థాయిలో తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. అర్హులైన ఆదివాసులకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం లేదని, ఇంద్రమ్మ ఇల్లు ఇచ్చి ఆదుకోవాలని అన్నారు, ఆదివాసులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు సంబంధించి అటవీ అధికారుల దాడులను ఆపాలని భూమయ్య డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం పట్టాలు ఇచ్చినప్పటికీ, ఫారెస్ట్ అధికారులు కావాలని అడ్డుకుని చెట్లు నాటుతున్నారని ఆరోపించారు. దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని, అటవీ అధికారులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, క్రిమినల్ కేసులు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.జిల్లాలో అత్యధికంగా ఆదివాసులు నివసిస్తున్నారని, వారికి రాజకీయాల్లో తగిన ప్రాధాన్యత కల్పించాలని ఆయన అన్నారు. రాజకీయంగా, ఆర్థికంగా, ఉద్యోగపరంగా వెనుకబడిన ఆదివాసులకు అన్ని రాజకీయ పార్టీలు అండగా ఉండాలని సూచించారు. ఈ సమస్యల పరిష్కారానికై త్వరలోనే మండలంలోని తహసిల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో జేఏసీ కన్వీనర్ మంద మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుంచు శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు తోడుసం గోవర్ధన్, జిల్లా కమిటీ సభ్యులు పోతురాజు శ్రీనివాస్, బోర్రభీమేష్, శ్రీనివాస్, భూమేష్ తదితరులు పాల్గొని చర్చించారు. ఈ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు.

# రాజన్న దర్శనంలో ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ




**వేములవాడ,ఆగష్టు 24 (తెలంగాణ సేన) :** దక్షిణ కాశిగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అతిథులను ఆలయ అధికారులు, వేద పండితులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అద్దాల మండపంలో అర్చకులు ఆశీర్వదించగా, ఆలయ మర్యాదల ప్రకారం ఇన్చార్జి ఈవో రాధాబాయి స్వామివారి లడ్డు ప్రసాదం అందజేశారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక

సోమవారం 25 - 08 - 2025

# పసిడి విలువలో 90 శాతం రుణం




సౌత్ ఇండియన్ బ్యాంక్ ప్రత్యేక స్కీం బంగారం తాకట్టుపై రుణం తీసుకోవాలనుకుంటున్నారా అయితే మీకు సువర్ణ అవకాశం. ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులు, గోల్డ్‌లోన్లు ఇచ్చే ఆర్థిక సేవల సంస్థలు కేవలం తక్కువ రుణం మంజూరు చేస్తున్నాయి. నబంగారం తాకట్టుపై రుణం తీసుకోవాలను కుంటున్నారా అయితే మీకు సువర్ణ అవకాశం. ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులు, గోల్డ్‌లోన్లు ఇచ్చే ఆర్థిక సేవల సంస్థలు కేవలం తక్కువ రుణం మంజూరు చేస్తున్నాయి. కానీ ప్రైవేట్ రంగ ఆర్థిక సేవల సంస్థయైన సౌత్ ఇండియన్ బ్యాంక్ మాత్రం తాకట్టుపెట్టిన పుత్తడి విలువలో 90 శాతం రుణం మంజూరు చేయనున్నట్టు శుక్రవారం ప్రకటించింది.ఇందుకోసం బ్యాంక్ ఎస్ఐబీ గోల్డ్ ఎక్స్‌ప్రెస్ పేరుతో ప్రత్యేక స్కీంను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ స్కీం కింద ఖాతాదారుడికి వెనువెంటనే రుణాన్ని మంజూరు చేయడంతోపాటు ఎప్పుడైనా తిరిగి చెల్లింపులు జరుపుకునే వీలు కల్పించింది. మూడేండ్ల కాలపరిమితితో రూ.25 వేల నుంచి రూ.25 లక్షల లోపు ఎంతైనా రుణాన్ని మంజూరు చేయనున్నట్టు బ్యాంక్ ఒక ప్రకటనలో వెల్లడించిందిచిన్న వ్యాపారులే లక్ష్యంచిన్న స్థాయి వ్యాపారస్తులు లక్ష్యంగా చేసుకొని బ్యాంక్ ఈ ప్రత్యేక గోల్డ్ స్కీంను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ స్కీం కింద ఎంఎస్ఎంఈ, నాన్-ఎంఎస్ఎంఈ, చిన్న వ్యాపారస్తులు, కూరగాయల విక్రయదారులు, తమ వ్యాపార విస్తరణకోసం అవసరమయ్యే నిధులు, నిర్వహణ ఖర్చులు లేదా వ్యక్తిగత వెంచర్స్ కోసం అవసరమైన వారికి ఈ రుణాన్ని ఇవ్వనున్నది. రుణ గ్రహీతలకు పారదర్శకంగా, ఎలాంటి అదనపు ఖర్చులు విధించడం లేదు. పూర్తిగా డిజిటల్ రూపంలోనే రుణాన్ని మంజూరు చేస్తున్నది బ్యాంక్. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని శాఖల్లో బంగారం తాకట్టుపై రుణాన్ని తీసుకోవచ్చునని తెలిపింది.

# 3న జీఎస్టీ కౌన్సిల్ భేటీ




వచ్చే నెల 3 నుంచి 4 వరకు రెండు రోజులపాటు జీఎస్టీ కౌన్సిల్ సమావేశం కాబోతున్నది. వచ్చే నెల 3 నుంచి 4 వరకు రెండు రోజులపాటు జీఎస్టీ కౌన్సిల్ సమావేశం కాబోతున్నది.కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన న్యూఢిల్లీలో జరగనున్న ఈ సమావేశంలోనే జీఎస్టీ స్లాబుల కుదింపుపై చర్చించనున్నారు

# త్వరలో భారత్‌లో ఓపెన్ ఏఐ తొలి ఆఫీస్.. ఉద్యోగ నియామకాలు చేపట్టిన సంస్థ..!




మాతృసంస్థ ఓపెన్‌ఏఐభారత్‌లో తన కార్యకలాపాలను విస్తరించడంపై ప్రత్యేకంగా దృష్టిపెట్టిం చాట్‌జీపీటమాతృసంస్థ ఓపెన్‌ఏఐభారత్‌లో తన కార్యకలాపాలను విస్తరించడంపై ప్రత్యేకంగా దృష్టిపెట్టింది. ఇందులో భాగంగానే ఇటీవలే 'చాట్‌జీపీటీ గో' పేరుతో సరికొత్త, చవకైన సబ్‌స్క్రిప్షన్ ప్లాన్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. కేవలం రూ.399కే ఈ ప్లాన్‌ను అందుబాటులోకి తెచ్చింది. భారత్‌లో ఓపెన్ ఏఐ టూల్స్‌కు మంచి డిమాండ్ దృష్ట్యా భారత వినియోగదారులకు చవకైన సబ్‌స్క్రిప్షన్ ప్లాన్‌ను తెచ్చింది. ఇప్పుడు మరో కీలక నిర్ణయం తీసుకుంది. భారత్‌లో తన తొలి ఆఫీస్‌ను ఓపెన్ చేసేందుకు సిద్ధమైనట్లుతెలిసింది.ఈ ఏడాది చివరికల్లా దేశరాజధాని న్యూ ఢిల్లీ (%ణవశ్రీష్ట్రఱ%)లో కార్యాలయం ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. భారత్‌లో చాట్ జీపీటీ వినియోగం గణనీయంగా పెరగడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. ఇప్పటికే ఉద్యోగ నియామకాలు కూడా చేపట్టినట్లు తెలిపాయి. ఈ మేరకు కంపెనీ వర్గాలను ఉటంకిస్తూ ప్రముఖ వార్తా సంస్థ రాయిటర్స్ నివేదించింది. మరోవైపు భారత్‌లో ఏఐకి అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని ఓపెన్ ఏఐ సీఈవో సామ్ ఆల్ట్‌మాన్ (%ూఎ ాశ్రీఎఎఅ%) అన్నారు. భారత్‌లో తొలి ఆఫీస్‌ను ప్రారంభించి స్థానిక టీమ్‌ను ఏర్పాటు చేయడం, ఆ మిషన్‌కు కట్టుబడి భారత్‌లో కృత్రిమ మేధను మరింత అందుబాటులోకి తెస్తామన్న నిబద్ధతకు ఇది తొలి మొట్టు అని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు.

# గజ్వేల్ మండల ఆటో ట్రాలీ డ్రైవర్ల సమావేశం



**తెలంగాణ సేన :** సిద్ధిపేట జిల్లా గజ్వేల్ మండల ఆటో డ్రైవర్లు శ్రీ రేణుక ఎల్లమ్మ మినీ ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ ఆదివారం మక్త మాసన్ పల్లిలో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆటో డ్రైవర్స్ మాట్లాడుతూ ఇతర ప్రాంతాల నుండి ట్రాలీ ఆటోలు వచ్చి మాకు పోటీగా తక్కువ రేటుతో మొక్కజొన్న ,పశు గ్రాసం ట్రాలీ ఆటోలలో తరలించి మాకు జీవనోపాధి లేకుండా చేస్తున్నారని, ప్రభుత్వం మా యందు దయ తలచి గజ్వేల్ లోకల్ ఆటో ట్రాలీలకు భంగం వాటిల్లకుండా ఇతర ప్రాంతాల నుండి వచ్చే ఆటో ట్రాలీలను ఇక్కడ నడపకుండా చేయాలని ప్రభుత్వానికి విన్నవించారు లేని ఎడల త్వరలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మునీర్ పాషా, ఉపాధ్యక్షులు కేశవమైన సాయి కిరణ్, జనరల్ సెక్రెటరీ స్వామి గౌడ్, జాయింట్ సెక్రెటరీ, ఆలం సబ్, కోశాధికారి కొంతం శ్రీకాంత్, అసిస్టెంట్ సభ్యులు డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ నేత సురవరం సుధాకర్ రెడ్డికి ఘన నివాళి

## వేములవాడలో కమ్యూనిస్టు నాయకుడు కడారి రాములు ఆధ్వర్యంలో నివాళి సభ



**వేములవాడ,ఆగష్టు 24 (తెలంగాణ సేన) :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని మహాలక్ష్మి వీధిలో ఉన్న భవన నిర్మాణ కార్మిక సంగం గుమ్మి పుల్లయ్య భవన్‌లో సిపిఐ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ కామ్రేడ్ కడారి రాములు ఆధ్వర్యంలో సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన కామ్రేడ్ రాములు- సుధాకర్ రెడ్డి 1998, 2004 సంవత్సరాల్లో నల్గొండ నుంచి లోక్‌సభ సభ్యులుగా ఎన్నికయ్యారని, 2012 నుండి 2019 వరకు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా కమ్యూనిస్టు ఉద్యానికి అద్భుతంగా సేవలందించారని గుర్తు చేశారు. విద్యార్థిదశ నుంచే ప్రజా ఉద్యమాల్లో క్రియాశీలంగా పాల్గొన్న ఆయన, పేదల హక్కుల కోసం నిరంతరం పోరాడారని తెలిపారు. అలాగే, సురవరం ప్రతాప రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లిన యోధుడు సుధాకర్ రెడ్డి అని ప్రశంసించారు. ఆయన తుదిశ్వాస వరకు ఎర్రజెండాకు శ్వాసగా నిలిచారని, ఇప్పుడు ఆయన్ను కళ్లారా చూడలేనంతవారైనా, ఆయన చూపిన మార్గంలో పయనించడమే నిజమైన నివాళి అని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ, ఎర్రజెండాను భుజాన మోస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీరాముల నర్సయ్య, కోకాపెల్లి శాంతా, పండుగ పోచమల్లు, పండుగ చంద్రయ్య, ఆకుల ఆంజనేయులు, డప్పు శ్రీను, లాల శ్రీను, దుర్గయ్య, పెంట రాజేశం తదితర సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# పార్టీపర రిజర్వేషన్లు మోసపూరితం చట్టబద్ధ రిజర్వేషలే సముచితం

## ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారత సంఘం అధ్యక్షుడు పొలాస నరేందర్



**వేములవాడ,ఆగష్టు 24 (తెలంగాణ సేన) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీపరంగా రిజర్వేషన్లు విధించడం మోసపూరితమని, చట్టబద్ధ రిజర్వేషన్లతోనే ఎన్నికలు జరగాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ స్పష్టం చేశారు. ఆగస్టు 29న జరగనున్న కేబినెట్ సమావేశంలో సుప్రీం కోర్టు గడువు పొంది, కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి చట్టబద్ధ రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహించేలా సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తమిళనాడు ఉదాహరణను ప్రస్తావిస్తూ, అప్పట్లో పీవీ నరసింహారావుపై ఒత్తిడి తెచ్చి 69 శాతం రిజర్వేషన్లు సాధించినట్లే, సీఎం ఢిల్లీలో మఖాం వేసి కలిసొచ్చే పార్టీలతో బీసీ వర్గాల మద్దతుతో పోరాటం చేయాలని సూచించారు.జనాభాలో 56 శాతం ఉన్న బీసీలకు కేవలం 42 శాతం రిజర్వేషన్లకే అడ్డు పడటం వెనుక కొన్ని పార్టీల కుట్రలు, కుతంత్రాలు ఉన్నాయని నరేందర్ విమర్శించారు. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న నేతలకు, పార్టీలకు రానున్న ఎన్నికల్లో బీసీలు గట్టి బుద్ధి చెబుతారని హెచ్చరించారు."కమిటీలతో కాలయాపనకు పోకుండా, బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఢిల్లీలోనే ఉద్యమం మళ్ళీ ఉవ్వెత్తున ఎగసిపడాలి. తెలంగాణ సాధనలో జయశంకర్ స్ఫూర్తి ఎలా తోడైందో, అదే స్ఫూర్తితో బీసీ రిజర్వేషన్ల సాధనకూ కృషి చేస్తాం" అని ఆయన పిలుపునిచ్చారు.

# మండల విద్యాధికారి కార్యాలయంలో వృధా అవుతోన్న నీరు

## నిర్విరామంగా నడుస్తున్న బోరు మోటార్ బట్టబయలైన నిర్లక్ష్యం









**ముధోల్:ఆగష్టు 24 తెలంగాణ సేన న్యూస్ :** ముధోల్:ముధోల్ మండల విద్యాధికారి కార్యాలయంలో బోరు మోటారు నీరు వృథాగా పారుతోంది. ఎప్పటినుండి మోటార్ నడుస్తుందో ఎవరికి తెలువని వైనం.ఆదివారం విద్యాధికారి కార్యాలయం పక్కన ఉన్న ప్రెస్ క్లబ్ లో ఓ సమావేశం ఉండడంతో అటు వైపు వెళ్ళిన విలేకరులు దీన్ని గమనించారు.ట్యాంకు నిండి ఎంత సేపటి నుండి నీరు వృథాగా పారు తుందో.రోజు ఇలాగే వ్యవహరిస్తారో మరి మోటార్ ను నిలిపివేస్తారో తెలియదు.నీటి వృథా పట్ల చేస్తున్న నిర్లక్ష్యంతో సిబ్బంది ఎంత నిబద్ధతో పని చేస్తుందో అర్థం చేసుకోవాలి.

# కారు బైక్ ఢీ.. ఒకరికి తీవ్ర గాయాలు



**తెలంగాణ సేన ( ప్రతినిధి బాసర ) ఆగష్టు 24 నిర్మల్ జిల్లా :** బాసర కారు బైక్ ఢీ కొని ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన స్థలం హెచ్.పీ పెట్రోల్ పంపు. రహదారి పై చోటు చేసుకుంది.వివరాల ప్రకారం మహారాష్ట్ర ధర్మబాద్ తాలూకా కరికేల్లి గ్రామానికి చెందిన నారాయణన్ పోశెట్టి నవీపేట్ శుభకార్యంకు వెళ్లి తిరిగి వస్తుండగా బాసర హెచ్ పి పెట్రోల్ పంపు సమీపంలో ఈ కారు నిజామాబాద్ వెళ్తున్న కారు ముందర నుంచి వచ్చి బైక్ మద్యం సేవించి కార్‌ని బలంగా ఢీకొన్నాడు. బైక్పై వెళ్తున్న నారాయణని త్రీవ గాయలు స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న బాసర 108 సిబ్బంది, మెడికల్ టెక్నీషియన్ పెద్దకపు నవీన్, పైలట్ గోపి హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన వారికి ప్రథమ చికిత్స నిర్వహించి నిజామాబాదు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీస్ సిబ్బంది కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# ఎలక్ట్రికల్ పోల్ మరమ్మతులకు వెంటనే స్పందించిన కమిషనర్





**భైంసా:ఆగష్టు 24:తెలంగాణ సేన న్యూస్ :** భైంసా పట్టణంలోని 15వ నంబర్ వార్డులో గల ఎలక్ట్రికల్ పోల్ మరమ్మత్తు చేయడానికి కమిషనర్ గారికి తెలియజేయడం జరిగింది వారు వెంటనే స్పందించి ఎలక్ట్రికల్ ఫోన్లు మరమత్తు చేయించిదీనికి సహకరించి ఇలాంటి సమస్యలు ఏమైనా ఉన్నా వెంటనే కమిషనర్ గారికి తెలియజేయాలని వారు కోరారు దీనికి సహకరించిన 15వ నంబర్ వార్డ్ కౌన్సిలర్ రవి గారికి ధన్యవాదాలు తెలిపారు.

# ఆపద్బాంధవుడు బానోత్ దేవేందర్



**కొత్తగూడ తెలంగాణ సేన :** ఆపద్బాంధవుడై ప్రజల కోసం నేనున్నా అని సమస్యలను తన వంతు సహాయం చేస్తున్న ప్రజానాయకుడు ఎమర్జెన్సీ అని ఫోన్ పిలుపు రాగానే తన సొంత కార్ లో హన్మకొండ తరలింపు గ్రామపంచాయతీ లో ఎటువంటి సమస్యలకైనా పరిష్కర మార్గాన్ని ప్రజలకు వివరిస్తూ తన వంతు సహాయం చేసు కుంటూ ప్రజల మన్నలను పొందుతున్న ప్రజా నాయకుడు బానోత్ దేవేందర్ తన పుట్టిన వూరికి తనకున్న జ్ఞానాన్ని తన ఊరి అభివృద్ధి కోసం లక్షల జీతం వదిలి ఊరిబాట పట్టిన యువనాయకుడు ఎసమస్యలోచ్చన నేను న్నాని ప్రజలకు ధైర్యాన్ని ఇస్తూ ఊరి ప్రజలకోసం ఎమర్జెన్సీ సమస్యలకు ధైర్యంగా నిలబడి సహాయం చేస్తున్న ఈ ప్రజానాయకుడికి ధన్యవాదాలు తెలుపుతున్న స్థానిక ప్రజలు ఈక సమ్మక్క గ్రామం కర్నగండి చాలా సీరియస్ బీపీ చాలా తగ్గి పేగులు వాపు వచ్చి ఉండడం తో హనంకొండలో రోహింని హాస్పిటల్ లొ అడ్మిషన్ చేసి రాత్రి 11 గంటల వరకు వుంది డాక్టర్ తో సమస్యలను తెలుసుకొని వారి కుటుంభం సభ్యులకు ధైర్యానిచ్చారు యువ నాయకుడు బానోత్ దేవేందర్ నాయక్.

# రంజని గ్రామంలో ఘనంగా తీజ్ పండుగ



**కుబీర్:ఆగష్టు 24:తెలంగాణ సేన :** నిర్మల్ జిల్లా :కుబీర్ మండలంలోని రంజని గ్రామంలో తీజ్ పండుగను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు, యువతులు సాంప్రదాయ దుస్తుల్లో అలంకరించుకొని వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పల్లకీ, కోలాటాలు, పూజలు, పాటలు తదితర కార్యక్రమాలతో గ్రామమంతా ఉత్సవ వాతావరణంగా మారింది.మహిళలు తీజ్ దేవిని ఆరాధిస్తూ ఉపవాస దీక్షలు చేపట్టి, కుటుంబ సుభిక్షత కోసం ప్రార్థనలు చేశారు. యువకులు, చిన్న పిల్లలు సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, నాయకులు ఈ ఉత్సవాన్ని సమర్థవంతంగా నిర్వహించారు.గ్రామంలో ఇలాంటి సంప్రదాయ పండుగలు మానవ సంబంధాలను బలపరుస్తాయని, యువతకు సాంప్రదాయాలపై అవగాహన పెరుగుతుందని స్థానికులు పేర్కొన్నారు.

# శ్రీరామ్ నగర్‌లో ఉచిత వైద్య శిబిరం




**మెహదీపట్నం, ఆగష్టు 24 తెలంగాణ సేన న్యూస్ :** జనహిత సేవా ట్రస్ట్, అమన్ వేదిక, రెయిన్ బో హెూమ్స్, కిమ్స్ ఫౌండేషన్ ల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.భోజగుట్ట, శ్రీరామ్ నగర్ లోని అమన్ వేదిక లెర్నింగ్ సెంటర్ లో జరిగిన శిబిరంలో కిమ్స్ ఆస్పత్రి డాక్టర్ లు 200 మందికి ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షించి, ఆరోగ్య సలహాలను, మందులు కూడా అందజేశారు. భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికి రక్తంలో హిమోగ్లోబిన్ శాతం పరీక్షించి, రక్తహీనత ఉన్నవారికి ఐరన్ టాబ్లెట్లను అందజేశారు.ఈ శిబిరంలో శ్రీరామ్ నగర్ బస్తీ కమిటీ అధ్యక్షుడు ఎస్. వెంకట స్వామి, కార్యదర్శి జి. శ్రీనివాసులు, చింతలయ్య, అమన్ వేదిక ప్రాజెక్ట్ ఇంచార్జి ఎల్లయ్య, సిబిసి కోఆర్డినేటర్లు నాగభూషణం, రామస్వామి, రాజు, సిబ్బంది భారత్ వికాస్ పరిషత్ ప్రతినిధి లీలారాణి, బాలభారతీ, కిమ్స్ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ జే.విక్రమ్, క్యాంపు కోఆర్డినేటర్ బి. నర్సింగ్ రావు, మల్లారెడ్డి ఫార్మసీ కళాశాల విద్యార్థులు వాలంటీర్ లుగా పాల్గొన్నారు.

# చెట్ల కొమ్మల్లో సూచిక బోర్డు,అయోమయంలో ప్రయాణీకులు



**తెలంగాణ సేన న్యూస్ :** రోడ్ల పక్కన ఏర్పాటు చేసిన సూచిక బోర్డులు చెట్ల కొమ్మలు అడ్డంగా పెరగడంతో సూచిక బోర్డ్ కనిపించకపోవడం, ఒక సమస్యగా మారింది. ఈ పరిస్థితి కారణంగా వాహనదారులు గందరగోళానికి గురవుతున్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో గల ముట్రాజ్ పల్లి రింగ్ రోడ్డు వద్ద చెట్ల కొమ్మల్లో సూచిక బోర్డు. సంబంధిత అధికారులు స్పందించి సూచిక బోర్డు కనిపించే విధంగా ఏర్పాటు చేయాలని మున్సిపల్ ప్రజలు, ప్రయాణికులు విన్నవించుకుంటున్నారు. వెంటనే స్పందించి ఆర్ అండ్ బి శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఆపరేషన్ కగారును వెంటనే నిలిపివేయాలి

## ఆదివాసుల హక్కులను ఉల్లంఘిస్తున్న కేంద్ర ప్రభుత్వం



**మహబుబాబాద్ జిల్లా తెలంగాణ సేన ఆగష్టు 24 :** ఆదివారం రోజున హనుమకొండ జిల్లా కేంద్రం అంబేద్కర్ భవన్ లో జరప తలపెట్టిన ఆదివాసి సంఘీభావ బహిరంగ సభను జరపకుండా అడ్డుకోవడం రాజ్యాంగ విరుద్ధం అని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. ఆపరేషన్ కగారు పేరుతో మధ్య భారత దేశంలో అమాయక ఆదివాసీలపై సాగుతున్న నరమెదానికి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహం ప్రజాస్వామికమైన చర్యలు. దీనిని ప్రజలు ప్రజాస్వామిక వాదులు ముక్తకంఠంతో ఖండించాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కొత్తపల్లి రవి ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ కార్యదర్శి సిపిఐ ఎంల్ మాస్ లైన్ మహబూబాబాద్ చేస్తుంది. ఏజెన్సీ ప్రాంతాలలో కోటానుకోట్ల విలువ చేసే ఖనిజ అటవీ సంపదలను కదా అని అంబానీ లాంటి కార్పొరేట్ శక్తులకు ధారా దత్తం చేయటం దానికి వ్యతిరేకంగా పోరాడిన వారిని నక్సలైట్లని కేసులు పెట్టడం హత్యలు చేయటం అంతర్జాతీయ న్యాయ సూత్రాలను ఉల్లంఘించడమే. కేంద్ర ప్రభుత్వం మరింత నగ్నంగా కార్పొరేట్ అనుకూల విధానాలను వేగంగా అమలకు పూనుకుంటుంది. దీని వ్యతిరేకించిన వ్యక్తులు సంస్థలు శక్తులపై దేశద్రోహులని ముద్ర వేయటం ఫాసిస్ట్ ఆలోచన చర్య. దీనిపై విశాలా ఐక్య పోరాటాలను తీవ్రతరం చేయాలి. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడవ గ్యారంటీ శాంతి భద్రతలు కల్పించడమని వాగ్దానం చేసింది. దానిని నిలబెట్టుకోవడంలో రేవంత్ రెడ్డి సర్కార్ గోరంగా విఫలమైంది. ఆదివాసి సంఘీభావ సదస్సుకు హాజరవుతున్న వ్యక్తులను ఎక్కడికి అక్కడ అడ్డుకొని అదుపులోకి తీసుకోవటం ప్రజాస్వామిక చర్యగా భావిస్తూ దీనికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పీడిత ప్రజానీకానికి పిలుపునిస్తున్నాం.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332